
ఏ.వి.ఎమ్.ప్రొడక్షన్స్
పుట్టినిల్లు
మెట్టినిల్లు
AVM
PRODUCTIONS
దర్శకత్వం: పట్టు

ఏవి.యమ్. స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్

సమర్పించు

పుట్టినిల్లు – మెట్టినిల్లు

తారాగణం :

సావిత్రి, లక్ష్మి,

చంద్రకళ, రమాప్రభ,

పద్మశ్రీ నాగయ్య, రాజబాబు,

సత్తిబాబు, విజయలక్ష్మి, ఇందిర, సరోజిని, సత్యవతి, సునీత, వేదశ్రీ, గిరిజ, విజయరాణి, పద్మజ, సీతారామమ్మ, సుచిత్ర, టైపిస్ట్ గోపు, శ్యాంసుందర్, జి.వి. రమణ, చౌదరి, బాలచందర్, భీష్మ, సి.ఎస్. రెడ్డి, కుమార్, సుబ్రహ్మణ్యం, రాజా, శ్రీనివాస్, మోహన్, చింతా అప్పారావు, డి. రామారావు, భూపాతపు, విజయరావు, రమణారెడ్డి (గెస్ట్)

రచన : **ఎన్. ఆర్. నంది**

కథ : **వి. ఎస్. ప్రకాశం, ఎం.ఎ.**

స్క్రీన్ ప్లే : **జి. నారాయణదాస్**

సంగీతం : **సత్యం**

దర్శకత్వం : **పట్టు**

నిర్మాతలు :

ఎమ్. మురుగన్,

ఎమ్. కుమరన్,

ఎమ్. శరవణన్,

ఎమ్. బాలు

ఛాయాగ్రహణ దర్శకత్వం : ఎస్. మారుతిరావు,
S.I.C.A.

సహాయకులు : టి. ముత్తుస్వామి, విఘ్నేశ్వరన్,
బాబు, పద్మనాభన్, జోస్, కుమార్, అళఘురాజ్

శబ్దగ్రహణం

పాటలు, రీరికార్డింగ్: సి. డి. విశ్వనాధన్

సహాయకులు : కె. ఎన్. షణ్ముగం, ఆర్. ఎస్. రాజు

మాటలు రికార్డింగ్ : వి. ఎస్. ఎమ్. గోపాల్‌రామ్

సహాయకులు : ఎమ్.ఏ. శివరాజ్, ఎస్.డి. పుష్పరాజ్

కథ: ఏ. కే. శేఖర్

సహాయకులు : ఎన్. మోహన్‌రాజ్, ఎన్. కుప్పుస్వామి

నృత్యం : మధురై రాము, టి. జయరాం

స్టంట్ : జూడో కే. కే. రత్నం

కూర్పు : ఆర్. విఠల్

సహాయకులు : ఎన్. దామోదరన్, టి. కె. రాజన్

ప్రోసెసింగ్ : టి. రామస్వామి
ఏవి.యమ్. ఫిలిమ్ లేబరేటరీ, మద్రాస్-600026.

మేకప్ : టి. ఎమ్. రామచంద్రన్, అప్పారావు,
మాధవరావు, మాణిక్యం, భద్రయ్య,
చక్రపాణి, తంగప్పన్, కృష్ణ,
టి. ఎన్. రామచంద్రన్

సెట్టింగులు : వి. నాగన్ ఆచారి
సహాయకుడు : కే. మూక్కయ్య ఆచారి

దుస్తులు : కే. కమాల్‌పాషా
సహాయకుడు : కే. సుందరం

సెట్ అలంకరణ సహాయకుడు : పి. ఎల్. షణ్ముగం

స్టిల్స్ : ఆర్. పి. రాజమాణిక్యం

ప్రొడక్షన్ మేనేజర్ : ఎన్. ఎస్. మణి

డైలాగ్ ఇన్‌స్ట్రక్టర్ : టి. ఎస్. రామారావు

అసోసియేట్ డైరెక్టర్ : బి. హెచ్. విజయరావు
సహాయ దర్శకులు : ఎస్. వి. గణపతి, చౌదరి

ఏవి.యమ్. స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్

సమర్పించు

పుట్టినిల్లు — మెట్టినిల్లు

(కథా సంగ్రహం)

పుట్టి, పెరిగి, పెళ్లయేటంత వరకే స్త్రీకి పుట్టినిల్లు ఒక ఆశ్రమం లాంటిది.

కాని పెళ్లయి, మెట్టినింటికి తరలి వెళ్లాక అదే ఆమెకు శాశ్వత గృహమూ, భర్తే సర్వస్వం.

రవి, వాసంతి అన్నా చెల్లెలు. ఏదో సామాన్య కుటుంబం. తల్లి కుట్టుపని చేస్తూ పిల్లలిద్దర్నీ పెంచుకుంటూ వస్తోంది. రవి కాలేజీలో చదువుకుంటున్నాడు. అతనికి సంగీతమంటే వోపి, ఒక రకంగా ప్రాణం కూడాను. వాసంతి మాత్రం స్కూల్ ఫైనల్ తోనే చదువు ఆపేసి ఇంటిపనులు చక్కబెట్టుకుంటూ వచ్చేది.

రవి చదివే కాలేజీలోనే లత అనే ఆగర్భ శ్రీమంతురాలు చదువుకుంటూ ఉండేది. ఆమె రేడియో గాయకుడు 'శ్యామ్‌సుందర్' పాటలంటే చెవికోసుకునేది. ఆమెకు శుచి శుభ్రతలమీద ఎంతో మక్కువ.

లత అన్న గోపి ఒక పెద్ద వ్యాపారస్థుడు. చెల్లెలు లత అన్నా అతనికి ప్రాణం. తల్లి లేదు. చిన్నతనంలోనే బర్మాలో చనిపోయింది. తండ్రి ఉన్నా—ఆయన ఆభోగభాగ్యాలకు నోచుకోలేని నికృష్ట జీవితాన్ని గడుపుతున్నాడు. కారణం ఆయన భయంకరమైన కుష్ఠురోగి. ఈ రహస్యం లతకు తెలిస్తే, ఆమె తనని అసహ్యించుకుంటుందని, ఆ మహాత్ముడు, తన భవంతిలోనే ఔట్ హౌస్‌లో ఒక పరాయివాడిలా బ్రతుకుతున్నాడు. ఈ విషయం లతకు తెలియదు.

లత, రవి క్లాస్‌మేట్స్. క్లాసులో ఆమె చాలా అహంతో ప్రవర్తించేది. రవి ఆమెను ఏడిపించేవాడు. అందువల్ల రవి అంటే ఆమెకు కోపం, అసహ్యం.

ఒకరోజున రవి ఆమెను ఒక రౌడీ చేతుల్లోనుంచి తప్పించాడు. అప్పటినించి రవి అంటే ఆమెకు సదభిప్రాయం ఏర్పడింది. కాని, రవి—తన అభిమాన గాయకుడైన శ్యామ్ సుందర్‌ని తిట్టడంతో—అతనిమీద అసహ్యభావం కలిగింది.

అయితే ఈ అసహ్యాభావం ఆమెకు ఎంతోకాలం ఉండలేదు. ఒకరోజున రవే—శ్యామ్‌సుందర్ అని తెలుసుకుని అతన్ని ఆరాధించ మొదలుపెట్టింది.

ఇది యిలావుండగా రవి ఇంట్లో కష్టాలు హెచ్చయాయి. వాసంతి తల్లికి సహాయపడాలనే అభిప్రాయంతో, గోపి ఇంట్లో వంటమనిషిగా చేరింది.

రవి బి.ఏ. పాసయ్యాక ఉద్యోగం కోసం వూళ్ళు తిరిగి చివరికి గోపి వాళ్ళ యింట్లో డ్రైవర్ ఉద్యోగానికి వచ్చాడు. కాని గోపి అతని తెలివితేటల్ని చూసి, అతనికి తన కంపెనీలో మేనేజర్ ఉద్యోగం ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకుని లత మురిసిపోయింది.

అక్కడినించి లత, రవి రహస్యంగా కలుసుకోవడం మొదలుపెట్టారు. ఒకరోజున లత, రవి సినిమా చూస్తూ ఉండగా గోపి చూశాడు. లతను చీవాట్లు పెట్టాడు. కాని సహజంగా మొండిదైన లత, రవినే పెళ్ళాడతానని పట్టుపట్టింది. చెల్లెలికి సంబంధం నిశ్చయం చేసుకురావడానికి వెళ్ళిన గోపీ—రవి తల్లి పట్టుదలతో వాసంతిని తను పెళ్ళి చేసుకోవడానికి కూడా తలొగ్గాడు. రవికీ లతకూ, వాసంతికీ గోపికీ పెళ్ళిళ్ళు జరిగిపోయాయి.

కాని సహజంగా అహంకారి అయిన లత పెళ్ళయిన మర్నాటినించి రవి తల్లిని అసహ్యించుకోనారంభించింది.

రవి ఊళ్ళో లేనపుడు, ఆమెను ఒక ధర్మాసుపత్రిలో ఒక అనాథగా, క్షయ రోగంతో బాధపడుతున్న రోగిగా జాయిన్ చేసింది. రవి లత చేసిన పాడు పనికి తల్లిని క్షమార్పణ వేడుకోమన్నాడు. ఆ పని చచ్చినా చెయ్యనని లత హఠం చేసింది. దాంతో కోపం ఆపుకోలేక రవి కొట్టి ఆమెను ఇంట్లోనించి గెంటేశాడు.

గోపి ఉగ్రుడైపోయాడు. రవిని కొట్టినంత పనిచేశాడు. కాని నిజం తెలుసుకుని రవినే బ్రతిమాలాడు—లతను తీసుకుని వచ్చెయ్యమని! కాని రవి ఆ పని చచ్చినా చెయ్యనన్నాడు.

దాంతో పంతాలూ పట్టింపులూ హెచ్చయ్యాయి. చివరికి లత వాసంతి—గోపిల మధ్యకూడా కలహాలు రేపెట్టి ఆమెను ఈ యింటినించి వెళ్ళగొట్టేటట్టు చేసింది. అప్పుడు వాసంతి గర్భవతి. గోపికి ఇష్టం లేకపోయినా వాసంతిని ఆమె పుట్టింటికి పంపించేశాడు.

అయితే తిరిగి ఈ రెండు కుటుంబాలు ఎలా కలుసుకున్నాయి?

శుచి శుభ్రతలంటే పడి చచ్చిపోయే లత తండ్రే ఒక కుష్టురోగి అని తెలిశాక లత ఏమైపోతుంది.

సశేషంగా మిగిలిన కథని మీ వూళ్లో థియేటర్లలో 'పుట్టినిల్లు-మెట్టినిల్లు' చూసి తెలుసుకోండి.

1

పాడినవారు : రచన :
ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం డా॥ సి. నారాయణరెడ్డి

రవి

ఇదే పాట ప్రతీచోటా
ఇలాగే పాడుకుంటాను
పలుకలేని వలపులన్నీ
పాటలో దాచుకుంటాను ॥ఇదే॥

నువ్వు బాటలో నడయాడగా
నాపాట నీడగ సాగును
నువ్వు నీటిలో తిరుగాడగా
నాపాట అలగా మారును
ఆ పాటయే నీపైటతో
సయ్యాటలేవో—ఆడును
వెంటాడును—వేటాడును ॥ఇదే॥

2

పాడినవారు : రచన :
ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం డా॥సి. నారాయణరెడ్డి

రవి

బోల్తా పడ్డావే పిల్లదానా
చెవిన్కా తిన్నావే చిన్నదానా
ఇలా చూడు బలే జోడు
కోరినోడు కూడినాడు ॥

నీ మీదే నా పంచప్రాణాలూ—ఇక
చేదామా సరి గంగ స్నానాలూ
ఏమి అలకా? రామచిలకా
ఉలికి పడకే వలపుమొలకా ॥

అందాల నీ నడుమూ ఊగింది
అమ్మమ్మొ నాగుండె ఆగింది
హలో హల్లో పడుచుపిల్లో
పెళ్లి గుళ్లో తాళి మెళ్లో ॥

3

పాడినవారు : ఎల్.ఆర్. ఈశ్వరి

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

లత

బోల్తా పడ్డావు బుజ్జి నాయనా
చెవిగ్గా తిన్నావు చిన్ని నాయనా
ఏవిుసిగ్గా? కందెబుగ్గా
తుళ్లిపడకోయ్ మల్లెమొగ్గా॥

యేటుగాడి వనుకున్నావో రబ్బా
కన్నె జింకచేత తిన్నావు దెబ్బ
కోపమొద్దూ తాపమొద్దూ
ఉన్నమాటే ఉలకవద్దూ॥

సరదాగా అన్నాను చిన్నోడా
కలకాలం కావాలి నీ నీడ
కలుపుచేయ్యా కలుగుహాయ్యా
పోరునష్టం పొందులాభం॥

4

పాడినవారు : పి. సుశీల, ఏ.యం. రాజా

రచన : దాశరథి

గోపి–వాసంతి

గోపి: సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు
నీలోనె చూశానులే

వాసంతి: యే నోము ఫలమో యే దేవి వరమో
నీ దాన నైనానులే ॥సిరి॥
సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు
ఈ రేయి నీ కోసమే ॥సిరి॥

గోపి: పొనుపు మురిసింది మన జంట చూసి
వెన్నెల కురిసింది మన ప్రేమ చూసి ॥సిరి॥

వాసంతి: వలచిన ప్రియుని కలిసిన వేళ
తనువంత పులకింతలే ॥సిరి॥
దివిలో నెలరాజు దిగివచ్చినాడు
భువిలో కలువమ్మ చెయిపట్టినాడు

గోపి: నీ తోటి చెలిమి నిజమైన కలిమి
నిలవాలి కలకాలమూ ॥సిరి॥

5

పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎల్. ఆర్. ఈశ్వరి

రచన: కొసరాజు

హనుమంతు—లింగన్న—అమ్మణ్ణి

హనుమంతు: జమాలంగిడీ జమ్‌కా
బొగ్గుల్లో రామచిలకా
నిను చూస్తేనే చెడ్డ కాక
అరె—ఛీఛీ—పోవే నోరెత్తక ॥జమా॥

అమ్మణ్ణి: నే చేసిన పాపం ఏంది?
నా మీద కోపం ఏంది?
తాళి కట్టినపెళ్లాన్ని, నువ్వుతిట్టినాసరే నీదాన్ని
జమాలంగిడీ జమ్‌కా, అసలైన రామచిలకా
ఎందుకయ్యా ఇంతకాక?
ఓయ్! అమ్మ బాబో—తిట్టమాక ॥

హనుమంతు: మొఖమ్మీద రుద్దుకోవు పౌడరైన
లిప్‌స్టిక్ దిద్దుకోవు పెదవులపైన
ఇది శుద్ధ నాటు సరుకు, ఇంకొద్దు బాబు నాకు
నా ఖర్మకొద్ది దొరికావే
కొరివి దెయ్యమా—పో పోవే॥

లింగన్న: జంబలకర పంబ!

అమ్మణ్ణి: హా! మామా! రక్షింపుము! రక్షింపుము!

లింగన్న: జంబలకర పంబ, అరె పలుకుతుంది అంబ
ఏందిరయ్యా యీ గోల?
కాస్త సర్దుకుంటే మేలు చాల

హనుమంతు: ఈ మొద్దు రాచ్చిప్పతోటి ఎలా కాపరం?
ముద్దూ ముచ్చట సరదా ఎలా తీరడం?

అమ్మణ్ణి: మొద్దునా? శుద్ధ మొద్దునా?
చెప్పవా? మనసు తిప్పవా?

హనుమంతు: ఈ మొద్దు రాచ్చిప్పతోటి ఎలా కాపరం
ముద్దూ ముచ్చట సరదా ఎలా తీరడం
గానేసుకున్నదాన్ని—దొరసాని పోజుదాన్ని
నే కోరి తెచ్చుకుంటా
దీన్నసలు వొదులుకుంటా ॥జమా॥

లింగన్న: ఒరే! కొడకా!
మగవాళ్ల ఆటలింక సాగవురా
పెళ్లిమీద పెళ్లి పెద్ద డేంజరురా
ఆ పప్పు లిప్పు డుడకవురా, పైన కోర్టులున్నవిరా
రాజమండ్రి జైలు నీకు
రాసిపెట్టి వుందిరా ॥జంబ॥

పాడినవారు : రచన :
ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం డా॥ సి. నారాయణరెడ్డి

రవి

ఇదే పాట — ప్రతీ చోటా
ఇలాగే పాడుకుంటాను
పలుకలేని వలపులన్నీ
పాటలో దాచుకుంటాను ॥ఇదే॥

నా పాట విని మురిశావు—ఆపైన నను వలచావు
కలలాగ నను కలిశావు—లతలాగ పెనవేశావు
ఒక గానమై ఒక ప్రాణమై జతగూడి మనమున్నాము
ఉన్నాము — ఉన్నాము ॥ఇదే॥

నాడేమి ఉందని భ్రమసేవు
నేడేమి లేదని విడిచేవు
ఆ మూడు ముళ్లను మరిచేవు
నా పాల మనసును విరిచేవు
ఈ నాడు నను విడనాడినా
ఏ నాటికైనా కలిసేవు
నువు కలిసేవు—నను కలిసేవు ॥ఇదే॥


పాడినవారు : రచన :
పి. సుశీల దాశరథి

వాసంతి

చిన్నారి కన్నయ్యా
నా ఆశ నీవయ్యా
తొలగాలి మా కలతలు—నీవే
కలపాలి మా మనసులు ॥చి॥

మెట్టినింట నిందలపాలై పుట్టినింట చేరాను
కట్టుకున్న పతికే బరువై కన్నీరై కరిగేను
యెంతకాలమో—యీ వియోగము
ఇంతేనా ఈ జీవితం—బాబూ
పంతాలా పాలాయెనా ॥చి॥

రామయ్యకు దూరమైన సీతలాగ వున్నాను
చిక్కు ప్రశ్న లెన్నోవేసి చిక్కులలో చిక్కాను
బోసినవ్వులతో బుంగమూతితో
మార్చాలి మీ మామను బాబూ
చేర్చాలి మీ నాన్నను ॥చి॥



పుట్టినిల్లు మెట్టినిల్లు

ఏ.వి.ఎమ్. ప్రొడక్షన్స్

AVM PRODUCTIONS

మాటలు: ఎన్.ఆర్. నంది

పాటలు: డా|| సి. నారాయణరెడ్డి, నా...

సంగీతం: సత్యం

దర్శకత్వం: పట్టు